విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, ఆర్‌సి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

తెలంగాణ - శ్రీ ప్రస్థానం

Call : 8522022029, 9491628386

కర్నూలు సంపుటి : 03 సంచిక : 364 మంగళవారం 09-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00

పేదల హక్కులను కాంగ్రెస్ హరించింది..

గత పదేళ్లలో దేశం దూసుకుపోతుంది: ప్రధాని మోదీ

మహారాలీ , మావోయిస్టుల కంచుకోట బస్తరలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రధాని నరేంద్ర మోదీ. చత్తీస్‌గడ్‌లో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొమ్మును లూటీ చేసిందని ఆరోపించారు మోదీ.తాను అవినీతిపై యుద్ధం ప్రకటిస్తే విపక్షాలు మోదీ గ్యారంటీలపై విషం చిమ్ముతున్నాయని మండిపడ్డారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా అవినీతిని అంతం చేస్తానని అన్నారు.ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో జరిగిన విజయ్ సంకల్ప్ శంఖనాద్ మహారాలీలో ప్రసంగించిన ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. పేదల గురించి కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ నేతలు పేదల హక్కులను లాక్కున్నారని ఆరోపించారు. పేదలకు హక్కులు కల్పించి సగౌర్వంగా జీవించేలా చేశామన్నారు. ప్రస్తుతం దేశం మొత్తం మరోసారి మోదీ సర్కార్ అంటున్నారు. దేశంలోని ప్రతి పేదవాడికి నేను అండగా ఉంటానని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు..బీజేపీ ప్రభుత్వం పేదల కోసం ఒక్కొక్కటిగా పథకాలు తీసుకువచ్చి వారి హక్కులను కల్పించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి ఫలితంగానే దేశంలో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారన్నారు. పేదవారి ప్రతి ఆందోళనను తొలగించే వరకు విశ్రమించనని నిర్ణయించుకున్నానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రారంభించామన్నారు. ఆయుష్మాన్ పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు.దశాబ్దాల తర్వాత దేశం సుస్థిరమైన, బలమైన బీజేపీ ప్రభుత్వాన్ని చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పేదల సంక్షేమమే మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. స్వాతంత్ర్యానంతరం పేదల అవసరాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు దశాబ్దాలుగా పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఎప్పుడూ పేదల గురించి పట్టించుకోలేదు, వారి సమస్యలను అర్థం చేసుకోలేదు. కాంగ్రెస్ కుటుంబంలోని ధనవంతులకు ద్రవ్యోల్బణం అంటే అర్థం కాలేదన్నార ప్రధాని మోదీ.పేదలకు ఉచితంగా రేషన్, వ్యాక్సిన్ ఇచ్చామని ప్రధాని మోదీ అన్నారు. కరోనా కాలాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాని మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రజలు భారతదేశం ఎలా మనుగడ సాగిస్తుందని చెప్పేవారు? కాంగ్రెస్ హయాంలో దేశంలో వ్యాక్సిన్ రావడానికి దశాబ్దాలు పట్టేది. భారత దేశంలోని ప్రతి పేదవాడికి అండగా ఉంటానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. పేదలకు ఉచితంగా వ్యాక్సిన్, ఉచితంగా రేషన్ ఇచ్చామని గుర్తు చేశారు.2014కి ముందు లక్షల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఢిల్లీ నుంచి ఒక్క రూపాయి వస్తే, అదీ గ్రామాలకు 15 పైసలు మాత్రమే వచ్చేవి. మిగిలిన 85 పైసలను కాంగ్రెస్ వారే కొల్లగొట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ దోచుకునే ఈ వ్యవస్థను ఆపానని స్పష్టం చేశారు మోదీ. అవినీతిపరుల నల్లధనాన్ని అడ్డుకున్నానని, . బీజేపీ ప్రభుత్వం తన పదేళ్లలో రూ. 34 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పంపించినట్లు ప్రధాని మోదీ తెలిపారు.

కవితకు దక్కని ఊరట

హైదరాబాద్, ఏప్రిల్ 8 ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్ పై స్పందించిన రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా, బెయిల్ పిటిషన్ కొట్టేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది. కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ పై వాదనల సందర్భంగా ఈడీ ఆమెకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టును కోరింది. ఆమె కుమారుడికి ఇప్పటికే 7 పరీక్షలు పూర్తయ్యాయని.. కవితకు బెయిల్ ఇస్తే కేసు దర్యాప్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపింది. ఆమె రాజకీయంగా పలుకుబడి గల వ్యక్తి అని.. మధ్యంతర బెయిల్ ఇస్తే సాక్ష్యాలు, ఆధారాలు తారుమారు చేసే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పటికే అప్రూవర్ గా మారిన కొందరిని ఆమె బెదిరించారని.. అందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని కోర్టు దృష్టికి తెచ్చింది. మధ్యంతర బెయిల్ పిటిషన్ కొట్టేయాలని ఈడీ కోరింది. ఈడీ వాదనలు పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం మధ్యంతర బెయిల్ పిటిషన్ తోసిపుచ్చుతూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా, ఢిల్లీ మద్యం కేసులో మార్చి 15న ఈడీ కవితను అరెస్ట్ చేసింది.మరోవైపు, కవితకు కోర్టు విధించిన 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతో ముగియనుంది. తాజాగా, మధ్యం తర బెయిల్ నిరాకరించడంతో.. మంగళవారం ఆమెను కోర్టు ముందు హాజరుపరచనున్నారు. మరోవైపు, కవిత సాధారణ బెయిల్ పిటిషన్ పై మాత్రం ఈ నెల 20న ఇరు వర్గాల వాదనలు వింటామని న్యాయస్థానం ఇదివరకే తెలిపింది. కాగా, కవితను మార్చి 15న హైదరాబాద్ లో ఈడీ అరెస్ట్ చేయగా.. 16న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. తొలిసారి 2 రోజులు, రెండోసారి 3 రోజులు.. కోర్టు అనుమతితో మొత్తం 10 రోజులు ఆమెను కస్టడీలోకి తీసుకున్న ఈడీ విచారించింది. న్యాయస్థానం జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించడంతో మార్చి 26న కవితను తీహార్ జైలుకు తరలించారు. మధ్యంతర బెయిల్ పిటిషన్ పై ఈ నెల 4న విచారణ జరగ్గా.. తీర్పు రిజర్వ్ చేసిన అనంతరం తాజాగా తీర్పు వెలువరించింది.

కెసిఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

13 నుంచి జిల్లాల్లో బస్సుయాత్ర
చేవెళ్ల నుంచి ప్రచారం ప్రారంభం

హైదరాబాద్,ఏప్రిల్9 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13 నుంచి ఆయన ప్రజల్లోకి రానున్నారు. ఆ రోజు చేవెళ్ల బహిరంగ సభలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. బహిరంగ సభల కంటే బస్సు యాత్రల వైపే గులాబీ బాస్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రతి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి బస్సు యాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ పాల్గొననున్నట్లు సమాచారం. చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచే బస్సు యాత్ర ప్రారంభించనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ నెల 13న కేసీఆర్ చేవెళ్లలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎండిన పంటలను పరిశీలించాలని కేసీఆర్ ఇటీవల పొలంబాట పట్టారు. అందులో భాగంగా ఈ నెల 5న కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. పలు నియోజకవర్గాల్లో ఎండిన పంటలు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులు ధైర్యంగా ఉండాలని.. బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పలువురు రైతులు ఆయనకు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గులాబీ బాస్ దృష్టికి తెచ్చారు. మంచినీళ్లకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కొందరు చెప్పారు. దీనిపై స్పందించిన కేసీఆర్.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు జనగామసూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో కేసీఆర్ పర్యటించారు. తెలంగాణలో అన్నదాతలు మళ్లీ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుందని అనుకోలేదని.. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అంతా ఆలోచించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. పంటలు పరిశీలించిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న తెలంగాణకు స్వల్ప కాలంలోనే ఈ దుస్థితి ఎందుకు రావాలి.?. సాగునీళ్లు ఇస్తారని నమ్మి రైతులు పంటలు వేసుకున్నారని.. ముందే చెబితే వేసుకునే వాళ్లం కాదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఇంత కష్టకాలం వస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు.' అని కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

వంశీని గెలిపిస్తే జెన్ కో పవర్ ప్లాంట్ తెస్తాం: శ్రీధర్ బాబు

పెద్దపల్లి,ఏప్రిల్9: పెద్దపల్లిలో గడ్డం వంశీని గెలిపిస్తే జెన్ కో పవర్ ప్లాంట్ తీసుకొస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదన్నారు. అత్యధిక సీట్లను గెలవ్ బోతున్నామని అన్నారు. గోదావరి ఖనిలో పెద్దపల్లి ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడిన ఆయన.. ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే తాము ఎన్నికల్లో పోటీ చెయ్యబోమంటూ ఛాలెంజ్ చేశారు. కాళేశ్వరం కట్టినా కరీంనగర్ ప్రజలకు చుక్కా నీరు రాలేదన్నారు. ఎన్నికల్లో గట్టిగా పనిచేసిన కార్యకర్తలకు మంచి పదవులిస్తామని శ్రీధర్ బాబు చెప్పారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలని గడ్డం వంశీ రాజకీయాల్లోకి వచ్చారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజాసమస్యలే తన సమస్యలుగా వంశీ ముందుకెళ్తున్నారు. అలాంటి వ్యక్తిని పార్లమెంట్ కు పంపించాల్సిన అవసరం ఉంది. కొత్త తరానికి మంచి చేయాలనే వంశీ జనంలోకి వచ్చారు.. ఈ ఎలక్షన్ కేవలం వంశీది కాదు..ప్రతీ కార్యకర్తది. గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలి. కాకా వెంకటస్వామి ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారు. అన్నీ ఆలోచించే వంశీకి హైకమాండ్ టికెట్ ఇచ్చింది. ఉపాధి కోసం వంశీ ఓ ప్రణాళికతో ముందుకెళ్తారని శ్రీధర్ బాబు తెలిపారు. రామగుండలంలో వంశీకి 70 వేల మెజారిటీ రావాలన్నారు. రామగుండానికి ఐటీ హబ్, పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రాజ్ ఠాకూర్ ఓ మోడల్ ఎమ్మెల్యే.. ప్రజా సమస్యలను రోజు సీఎం దృష్టికి తీసుకెళ్తారని చెప్పారు. సింగరేణిలో మరో 7 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తామని తెలిపారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులే లేరని కేసీఆర్ చెప్పారు.. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ దృష్టిపెట్టిందన్నారు. ఓడిన బీఆర్ఎస్ కు ఓపిక ఉండాలి.. ప్రభుత్వానికి కనీసం సమయం ఇవ్వకుండా విమర్శలు చేస్తున్నారు. కేసీఆర్ ఇష్టానుసారంగా దూషిస్తున్నారు. తరుగు పేరుతో నష్టం జరిగితే కొప్పుల ఈశ్వర్ ఎందుకు ప్రశ్నించలేదన్నారు శ్రీధర్ బాబు.

సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం..

పేలిన కాన్వాయ్ కారు టైరు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. రేవంత్ కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూజర్ కారునం టైర్ పంక్చర్ అయి ఒక్కసారిగా పేలింది.దీంతో కారు సడెన్‌గా ఆగిపోయింది. హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్లే సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడా వద్ద ఈ ఘటన జరిగింది. టైర్ పేలడంతో అందరూ భయంతో ఉలిక్కిపడ్డారు. వెంటనే వాహనాల నుంచి బయటకు వచ్చారు.కాన్వాయ్‌లో వెళ్తున్న నాయకులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం పేలిన టైర్లు రిపేర్ చేయడంతో మళ్లీ కొడంగల్‌కు బయలు దేరారు.గతేడాది మార్చిలోనూ రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రాజన్న సిరిసిల్ల జిల్లా రావుపేటలో రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు.. అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి కాన్వాయ్‌లో ముందున్న కారును ఢీకొట్టింది. దీంతో వరుసగా ఆరు కార్లు ఒకదానికి ఒకటి గుద్దుకున్నాయి. అయితే ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. మొత్తం ఏడు కార్లు ధ్వంసమయ్యాయి.కాగా సీఎం రేవంత్ సోమవారం కొండగల్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలతో లోక్ సభ ఎన్నికలపై సన్నాహక సమానేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహాలపై దిశానిర్ధేశం చేశారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పరిధిలోనే ఉండటంతో.. ప్రత్యేక దృష్టి చెప్పారు సీఎం.

యూట్యూబర్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య

న్యూఢిల్లీ: లోక్ సభ ఎన్నికలకు ముందు యూట్యూబ్ లో ఆరోపణలు చేసే ప్రతి వ్యక్తిని కటకటాల వెనక్కి నెడుతూ పోతే ఎంత మందిని జైల్లో పెట్టాల్సి వస్తుందో ఊహించండి అంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య చేసింది. తమిళనాడులో సత్తాయ్ అనే యూట్యూబ్ ఛానెల్ హోస్ట్ దురై మురుగన్ బెయిల్ పిటిషన్ పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్య చేసింది.దురైమురుగన్ బెయిల్ పిటిషన్ పై న్యాయమూర్తులు అభయ్ ఎస్. ఓకా, ఉజ్జల్ భుయాన్ లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ధర్మాసనం యూట్యూబర్ కు మంజూరయిన బెయిల్ ను పునరుద్ధరించింది. అదే సందర్భంలో రాష్ట్రం తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఉద్దేశించి న్యాయమూర్తి ఓకా కీలక సవాలును లేవనెత్తారు.ఎన్నికలకు ముందు, మేము యూట్యూబ్ లో ఆరోపణలు చేసే ప్రతి ఒక్కరినీ కటకటాల వెనక్కి నెట్టడం ప్రారంభిస్తే, ఎంత మందికి జైలు శిక్ష పడుతుందో ఊహించండి అన్నారు.

విపక్షాలను జైల్లో పెట్టడమే మోడీ గ్యారెంటీ

ఎన్నికల ప్రచారంలో మమతా బెనర్జీ చురకలు

కోల్‌కతా,ఏప్రిల్8 : ప్రధాని మోదీ చెబుతున్న 'మోదీ కా గ్యారంటీ' అంటే ప్రతిపక్ష నేతలను జైల్లో వేయడమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు విమర్శలు చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె జలపాయిగురిలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మోదీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. సార్వత్రిక ఫలితాలు వెలువడే జూన్ 4లోపే ప్రతిపక్షాలన్నింటినీ బీజేపీ జైల్లో వేయిస్తుందని అన్నారు. 'మోదీ గ్యారెంటీ ఏంటి? జూన్ తర్వాత అందరినీ జైల్లో పెడతారా. ఇదేనా ప్రధాని భాష? జూన్‌లో ఎన్నికలు ముగిశాక ప్రతిపక్షాలను ఎందుకు అరెస్టు చేస్తారు. హిందుస్థాన్‌ని జైలులా మార్చేశారు. ఓ జేబులో ఎన్ఐఏ, మరో జేబులో ఉన్న సీబీఐ, ఈడీ, ఐటీవంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపైకి ఉసిగొల్పు తున్నారు. ఐటీ, ఈడీ సంస్థలు బీజేపీకి నిధులు సేకరించే వ్యవస్థలు. బీజేపీ రాజకీయ లక్ష్యాల కోసం దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతోంది. టీఎంసీ కార్యకర్తలను జైల్లో ఉంచారు. ఎన్నికల తరువాత బీజేపీ నేతలను జైల్లో పెడతామని చెబితే ఎలా ఉంటుంది. కానీ అలా మాట్లాడటం ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదు' అని దీదీ కామెంట్స్ చేశారు. బెంగాల్‌లో 2019 ఎన్నికల్లో 42 లోక్‌సభ స్థానాలకుగానూ 18 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. తృణమూల్ 22 స్థానాల్లో గెలుపొందింది. అయితే 2021 రాష్ట్ర ఎన్నికలలో తృణమూల్ ఘన విజయం సాధించింది. ఈ మధ్య కాలంలో బెంగాల్ లో సంచలనం సృష్టించిన సందేశ్‌ఖాలీ వివాదం టీఎంసీని ఇరుకున పెట్టింది. ప్రధాన ప్రతిపక్షం బీజేపీ ఈ అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంది. దీంతోపాటు టీఎంసీ సుదీర్ఘ కాలం అధికారంలో ఉండటంతో సాధారణంగా ప్రజా వ్యతిరేకత ఉంటుందని.. అది తమకు అనుకూలిస్తుందని భావిస్తోంది.

మీకు, మీ కుటుంబ సభ్యులకు
క్రోధి నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు

Happy Ugadi
ఉగాది
శుభాకాంక్షలు

శ్రీ ప్రస్థానం

సంపాదకీయం

ఆందోళన సరే... చట్టాలు ఎప్పుడు

రాజకీయాల్లో పార్టీల వ్యూహాలు అనూహ్యంగా మారుతున్నాయి. ప్రత్యర్థులను, విపక్షాలను కట్టడి చేయడానికి అధికార పార్టీలు ఫోన్ ట్యాపింగ్‌ను బ్రహ్మాస్త్రంగా మార్చుకుంటున్నాయి. దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా ఫోన్ ట్యాపింగ్‌కు కూలిపోయిన రాజ్యాలు, రాజ్యాధినేతలున్నారు. ఫోన్ ట్యాపింగ్... కొద్దిరోజులుగా తెలంగాణలో తెగ చర్చ నడుస్తోంది. ఈ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం... ప్రత్యేకంగా దర్యాప్తు బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది. విచారణ చేపట్టిన సిట్.... కూపీ లాగే పనిలో పడింది. ఇందులో భాగంగా... పలువురు కీలక అధికారులను అరెస్ట్ చేసింది. వారిని కస్టడీకి తీసుకొని కీలక విషయాలను రాబట్టే పనిలో పడింది. విధ్వంసమైన ఆధారాలను కూడా రికవరీ చేసి... అసలేం జరిగిందన్న విషయాలను బయటపెట్టాలని చూస్తోంది. దీంతో ఈ కేసు వ్యవహారం జాతీయ స్థాయిలోనూ అత్యంత హాట్ టాపిక్ గా మారింది. కేవలం ప్రతిపక్ష పార్టీల నేతలే కాకుండా... పలువురు ప్రముఖుల సమాచారాన్ని కూడా ఫోన్ ట్యాపింగ్ తో సేకరించారనే వార్తలు వస్తున్నాయి. ఈ పార్టీ, ఆ పార్టీ అనే భేదం లేకుండా అధికారంలో ఉన్న పార్టీలన్నీ తన బలాన్ని ప్రజాభిమానంతో పెంచుకోవడం కన్నా ప్రత్యర్థుల కదలికలను, వ్యూహాలను ఫోన్ ట్యాపింగ్‌తో తెలుసుకుని కౌంటర్‌గా వ్యూహాలు అమలు చేయడంతో పాటు ప్రత్యర్థులను లేదా తస్మదీయులపై కేసులు పెట్టడం కూడా సరికొత్త రాజనీతిగా కనిపిస్తున్నది. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలను 'టెలిఫోన్ ట్యాపిం గ్' కుదిపివేస్తున్నది. పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ను ఎదుర్కోవడానికి కాంగ్రెస్, బిజెపిలు 'టెలిఫోన్ ట్యాపింగ్' ను ప్రధాన ఆయుధంగా మార్చుకోవడంతో లోక్‌సభ ఎన్నికల ముందు ఇదే ప్రధానాంశంగా మారింది. ప్రజల్లో కూడా చర్చనీయాంశమైంది. అగ్ర రాజ్యంగా పేరు పొందిన అమెరికాలో 1974లోనే ఫోన్ ట్యాపింగ్‌లో అప్పటి అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ నేరారోపణ రుజువు కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. ఇది వాటర్ గేట్ కుంభకోణంగా ప్రపంచ వ్యాప్తంగా చరిత్రకెక్కింది. దేశంలో కూడా గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటకలలో అధికార పార్టీలు తమ ప్రత్యర్థులపై నిఘాను అనధికారికంగా అమలు చేసి అప్రతిష్ఠపాలయ్యారు. ముఖ్యంగా కర్నాటకలో అప్పటి ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే తన ప్రధాన ప్రత్యర్థి దేవగౌడపై టెలిఫోన్ ట్యాపింగ్ చేసి ఆధారాలతో సహా దొరికిపోయి నైతిక బాధ్యతగా రాజీనామా చేశారు. చరిత్రలో ఇలాంటివి అనేక రాష్ట్రాల్లో, దేశాల్లో జరుగుతున్నా బయటికి వచ్చేవి కొన్ని మాత్రమే. గతంలో ప్రభుత్వాలు, రాజ్యాధినేతలు టెలిఫోన్ ట్యాపింగ్‌లో ఇరుక్కుపోయిన చేదు అనుభవాలున్నా రాజ్యాధినేతలు టెలిఫోన్ ట్యాపింగ్‌నే ఆయుధంగా మార్చుకోవడం ఆధునిక రాజ్యనీతిగా మారింది. ప్రస్తుతం తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ రోజుకో మలుపు తిరుగుతున్నది. సీనియర్ పోలీసు అధికారులు సహా అనేక మంది రాజకీయ నేతలు పేర్లు కూడా బయటికి వస్తున్నాయి. అయితే ఇవి సాక్షాధారాలతో ఎలా రుజువు అవుతాయనేది ఇప్పుడే చెప్పలేకున్నా అసలు టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం టెలిఫోన్‌ను ట్యాప్ చేయడం నేరం. దీనికి తగిన శిక్షలున్నాయి. కానీ రాజకీయ నేతలెవరికీ ఈ చట్టం ప్రకారం శిక్షలు పడలేదు. ఇండియన్ టెలిగ్రాఫిక్ యాక్ట్ సెక్షన్ 5(2) ప్రకారం ఇతరుల ల్యాండ్ లేదా మొబైల్ ఫోన్ సంభాషణలు వినడం నేరం. ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు పూర్తిగా భంగకరం. దేశ రక్షణ, సమగ్రత, సార్వభౌమాధికారానికి ప్రమాదం ఏర్పడిన అరుదైన సందర్భాలలోనే ట్యాపింగ్‌ను అనుమతిస్తారు. అది కూడా కేంద్ర, రాష్ట్ర హోం సెక్రటరీలు అనుమతించాలి. ట్యాపింగ్‌కు అనుమతి అవసరమనుకుంటే హోం సెక్రటరీలు తొలుత 2 నెలలకే అనుమతిస్తూ ట్యాపింగ్ ఆర్డర్ ఇస్తారు. అది ప్రత్యేక పరిస్థితిలో 6 నెలలకు మించకూడదు. దీనిని నియంత్రించడానికి ప్రత్యేక రివ్యూ కమిటీ కూడా ఉంటుంది. దీనికి తోడు సుప్రీం కోర్టు కూడా పలు సందర్భాల్లో టెలిఫోన్ ట్యాపింగ్ చట్ట అనుమతి దుర్వినియోగం కాకుండా అనేక పరిమితులు కూడా విధించింది. దేశంలో అనేక రాష్ట్రాల్లో ట్యాపింగ్ అనేది అధికార పార్టీ చేతిలో బ్రహ్మాస్త్రంగా మారింది. నేటి ప్రధాని నాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రంలో కూడా టెలిఫోన్ ట్యాపింగ్‌ను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఆ రాష్ట్రంలో ఒక మహిళ టెలిఫోన్‌ను ట్యాప్ చేశారని అప్పట్లో రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి. ట్యాపింగ్‌లో కూడా ఆధునికత చోటు చేసుకున్నది. టెక్నాలజీ పెరుగుదలతో పాటు సంభాషణలు వినే రికార్డు చేసే అత్యాధునిక సామగ్రి ప్రపంచ విపణిలో సులభంగా దొరుకుతున్నది. ముఖ్యంగా ఇజ్రాయెల్ దేశం పెగాసస్ అనే సాఫ్ట్‌వేర్ ద్వారా టెలిఫోన్ ట్యాపింగ్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నదని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్నది. కాని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో టెలిఫోన్ ట్యాపింగ్‌ను నియంత్రిం చే ప్రత్యేక చట్టాలు ఎవరూ చేయడం లేదు. ట్యాపింగ్ ఆరోపణలు ఆధారాలతో సహా రుజువు కాకపోవడంతో ఎవరికీ శిక్షలు పడడం లేదు. భయం కూడా ఎక్కడా లేదు. అందుకే ఎవరు అధికారంలో ఉన్నా ప్రత్యర్థులపై ట్యాపింగ్ వాడుకోవడం షరా మామూలుగా మారింది. వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ఈ పెడ ధోరణులను అరికట్టే విశాల హృదయమున్న పాలకులెవరో చూడాలి.

రేవంత్ ఇంటి దగ్గర గెస్ట్ హౌస్ పరిశీలన

హైదరాబాద్, ఏప్రిల్ 8 రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో లోతుగా వెళ్లే కొద్దీ సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలోని ఓ గెస్ట్ హౌస్ లో సోమవారం ఉదయం పోలీసులు సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇది ఓ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ నవీన్ రావుది అని ప్రచారం సాగుతోంది. ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ కోసం ఈ గెస్ట్ హౌస్ నే ప్రణీత్ రావు బృందం డెన్ గా మార్చుకుని ఉంటుందని దర్యాప్తు బృందం భావిస్తోందని సమాచారం. సీఎం రేవంత్ ఇంటికి కూతవేటు దూరంలో ఉండడంతోనే తమ పని అక్కడి నుంచే సులువు అవుతుందని ఆ టీం భావించినట్లు చెబుతున్నారు. ఈ గెస్ట్ హౌస్ నుంచే అడిషనల్ ఎస్పీ భుజంగరావు ట్యాపింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు సమాచారం. నిందితులు విచారణలో వెల్లడించిన సమాచారం మేరకే పోలీసులు ఇప్పుడు గెస్ట్ హౌస్ లో సోదాలు నిర్వహించారు. ఫోన్ ట్యాపింగ్ ఆపరేషన్ కు పొలిటికల్ ఇంటెలిజెన్స్ ఆఫీస్ కంటే నవీన్ రావు గెస్ట్ హౌస్ మేలని.. ఇక్కడే మీటింగ్ పెట్టి తతంగం అంతా నడిపినట్లు దర్యాప్తులో నిందితులు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి త్వరలో నవీన్ రావును దర్యాప్తు బృందం పిలిచి విచారించనున్నట్లు సమాచారం. అటు, ఈ వ్యవహారం నల్గొండ జిల్లాలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. జిల్లాకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లను సైతం ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా డబ్బు పంపిణీతో పాటు వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేశారనే ఆరోపణలున్నాయి. దీనిపైనా దర్యాప్తు బృందం విచారిస్తోంది. అయితే, తనకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ స్పష్టం చేశారు. 'ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నా గురించి గత కొన్ని రోజులుగా మీడియా, సోషల్ మీడియాల్లో జరుగుతున్న ప్రచారం అవాస్తవం. ఆ వ్యవహారంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. నా గెస్ట్ హౌస్ లో ఎలాంటి తనిఖీలు జరగలేదు. సోషల్ మీడియాలో వస్తున్నది తప్పు. కుట్ర పూరితంగా నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి ప్రచారం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నాం.' అని నవీన్ రావు పేర్కొన్నారు. అయితే, ఫోన్ ట్యాపింగ్ కు వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ నుంచే సమకూర్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మాదాపూర్ లోని ఓ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇందుకు సంబంధించి టెక్నలాజికల్ టూల్ ను అందించే కన్సల్టెన్సీగా వ్యవహరించినట్లు తేలింది. టెలీ కమ్యూనికేషన్ రంగంలో అపార అనుభవం ఉన్న ఆ కంపెనీ ద్వారానే సాఫ్ట్ వేర్ ను సమకూర్చుకున్న ప్రణీత్ బృందం.. దీన్ని అక్రమ వ్యవహారాలకు వినియోగించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎస్ఐబీలోనే రెండు ప్రత్యేక గదులు ట్యాపింగ్ వ్యవహారానికి కేంద్రంగా ఉన్నాయని.. బయటి ప్రాంతాల్లో సర్వర్లు పెట్టి నిఘా ఉంచలేదని ఇప్పటివరకూ జరిగిన దర్యాప్తులో తేలింది. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే ఫోన్ ట్యాపింగ్ నిలిపేసినట్లు దర్యాప్తులో తేలింది. ఎస్ఐబీలో 17 కంప్యూటర్లలోని 42 హార్డ్ డిస్క్ లను తీసేసి.. వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చారని తెలుస్తోంది. ఈ కారణంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం కూడా లేకుండా పోయిందని సమాచారం. పోలీస్ విచారణలో ప్రణీత్ రావు ఇచ్చిన సమాచారం ఆధారంగానే మూసీ నదిలో నాలుగో బ్రిడ్జి కింద హార్డ్ డిస్క్ శకలాలను స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మొదట మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు ను అరెస్ట్ చేసింది. విచారణలో ఆయన ఇచ్చిన సమాచారం అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా నేతల ఫోన్లు ట్యాప్ చేసి వారి ఎన్నికల సంబంధిత, వ్యక్తిగత విషయాలపై నిఘా పెట్టారని అభియోగాలున్నాయి. తెలంగాణలో ప్రభుత్వం మారిన సమయంలో ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ ఆడియో రికార్డు చేసిన హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేశారని పోలీసులు గుర్తించారు.

వినోద్ కుమార్‌కు, గుట్కా పాకెట్లకు మధ్య జరుగుతున్న యుద్ధం ఇది : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

కరీంనగర్ : తెలంగాణ ప్రజలకు, తెలంగాణ ద్రోహులకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి అని బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కావాలి.. ప్రపంచ పటంలో కనిపించాలని గుండెల నిండా ప్రేమ ఉన్న వినోద్ కుమార్‌కు, గుట్కా పాకెట్లకు మధ్య జరుగుతున్న యుద్ధం ఇది అని ఆయన తేల్చిచెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన కరీంనగర్ యుద్ధభేరీ సభలో ఆర్ఎస్పీ పాల్గొని ప్రసంగించారు. రేవంత్ ఆదేశాల మేరకు ప్రతిపక్ష నేతలపై పోలీసులు కేసులు పెడుతున్నారు. కేసులకు భయపడకుండా.. పోరాటం చేయాలి. వినోద్‌కుమార్‌ను పార్లమెంట్‌కు పంపించేంత వరకు నిద్ర పోవద్దు. మనం ఇవాళ ఆత్మగౌరవంతో ఉన్నామంటే ఎంతో మంది మహనీయుల త్యాగం ఉంది అని ఆర్ఎస్పీ తెలిపారు. ఇది వినోద్ కుమార్, బండి సంజయ్ మధ్య పోరాటం కాదు.. ఇది కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య పోరాటం కాదు.. తెలంగాణ ప్రజలకు, తెలంగాణ ద్రోహులకు మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. ఇవాళ తెలంగాణలో యుద్ధం జరుగుతున్నది. తెలంగాణ వ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకుని ఉన్నాయి. పదేండ్ల నిజమైన పాలనకు, 100 రోజుల అబద్దానికి మధ్య యుద్ధం జరుగుతున్నది. రైతుల కష్టాలు తెలుసుకునేందుకు మండుటెండల్లో కేసీఆర్ తిరుగుతుంటే.. ఎవరన్న ఎక్కడన్న చావనని చెప్పి? ఉప్పల్ స్టేడియంలో కూర్చొని మ్యాచ్ చూస్తున్న రేవంత్ రెడ్డి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆశయానికి, కాంగ్రెస్ నాయకుల అహంకారానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. 200 మంది రైతులు చనిపోయారని చెప్పినప్పుడు.. తెలివైన సీఎం అయితే వివరాలు సేకరించి, వారి దగ్గరకు వెళ్తారు. రైతులను కాపాడుకుంటామని హామీ కూడా ఇస్తారు. కానీ అహంకారం ఏంటంటే.. మీ దగ్గర లిస్ట్ ఉంటే ఇవ్వండి. వెరిఫై చేస్తాం అని అహంకారంతో అంటున్నారు. కాబట్టి అహంకారానికి కాకుండా ఆశయానికి ఓటు వేయాలని ఆర్ఎస్పీ పిలుపునిచ్చారు. దయచేసి గులాబీ శ్రేణులంతా సైనికులుగా మారి ఊరూరా పోవాలి.. ఇది మన భవిష్యత్ బతుకు పోరాటం. ఇది మన పిల్లల భవిష్యత్, రైతుల కన్నీళ్లు తుడిచే పోరాటం.. ఇది మన రాజ్యాంగాన్ని రక్షించుకునే పోరాటం. బండి సంజయ్ గెలిస్తే.. బీజేపీకి మెజార్టీ వస్తే.. మోదీ, అమిత్ షా మనుస్మృతి ఆధారంగా తయారు చేసుకున్న రాజ్యాంగాన్ని పార్లమెంట్‌లో ఆమోదిస్తారు.. కాబట్టి జాగ్రత్తగా ఓటు వేసి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ఆర్ఎస్పీ సూచించారు.

చేవెళ్లలో గెలుపు ఎవరిది...

హైదరాబాద్, ఏప్రిల్ 8, (న్యూస్ పల్స్) హైదరాబాద్ నగరానికి అనుకుని ఉన్న ఆ నియోజకవర్గం రాజకీయంగా చాలా స్పెషల్. ఒకసారి ఎంపీగా ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన నేత.. ఐదేళ్లు తిరిగేసరికి మరోపార్టీలో జంప్ చేయడం ఆనవాయితీగా మారింది. గతంలోనూ.. ఇప్పుడూ ఇదే సీన్ రిపీట్ అవ్వగా.. ప్రస్తుతం మూడు ప్రధాన పార్టీల తరఫున పోటీ చేస్తున్న వారు కూడా ఒక పార్టీ నుంచి ఇంకో పార్టీలోకి మారిన వారే కావడం విశేషం. జంపింగ్ జపాంగ్ రాజకీయానికి కేరాఫ్‌గా మారిన ఆ నియోజకవర్గమే చేవెళ్ల. హైదరాబాద్ నగరానికి పశ్చిమ ప్రాంతంలో ఉంటుంది చేవెళ్ల నియోజకవర్గం. నగరంలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు.. చుట్టుపక్కల మూడు గ్రామీణ నియోజకవర్గాలతో చేవెళ్ల లోక్‌సభ నియోజక వర్గం ఏర్పాటైంది. పశ్చిమ రంగారెడ్డి జిల్లాగా గుర్తింపు పొందిన.. ఈ లోక్‌సభ స్థానంలో ఓ వైపు అభివృద్ధి.. మరోవైపు వెనుకబాటుతనం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. నగర పరిధిలోని హైటెక్ సిటీ, రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఫార్మాసిటీ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోకి వస్తాయి. ఇక గ్రామీణ ప్రాంతమైన తాండూరు, వికారాబాద్, పరిగి నియోజకవర్గాలు వెనుకబాటుతనంతో మగ్గిపోతున్నాయి. దాదాపు 30 లక్షల మంది ఓటర్లు ఉండే ఈ నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. నగరంలోని శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్‌పాటు మహేశ్వరం, చేవెళ్ల నియోజకవర్గాల్లో గులాబీ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. మిగిలిన మూడు స్థానాలైన వికారాబాద్, తాండూరు, పరిగి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో గత రెండుసార్లు బీఆర్ఎస్ స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించింది. కారు గుర్తుపై 2014లో పోటీ చేసిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, 2019లో గడ్డం రంజిత్‌రెడ్డి ఎంపీలుగా గెలిచారు. ఐతే అనూహ్యంగా ఈ ఇద్దరూ తమ ఐదేళ్ల పదవీకాలం తర్వాత గులాబీ పార్టీకి బై బై చెప్పేసి.. మరో పార్టీలోకి జంప్ అయిపోయారు. గత ఎన్నికల సమయంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రస్తుతం గడ్డం రంజిత్ రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కమలం గూటికి చేరగా, ప్రస్తుతం బీజేపీ టికెట్‌పై చేవెళ్లలో అదృష్టం పరీక్షించుకుంటున్నారు. ఇక రంజిత్‌రెడ్డి కూడా సిట్టింగ్ ఎంపీగా బీఆర్ఎస్ టికెట్‌ను కాదని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతున్నారు రంజిత్‌రెడ్డి. ఇక సిట్టింగ్ ఎంపీ హ్యాండ్ ఇవ్వడంతో గత అసెంబ్లీ ఎన్నికల ముందే బీఆర్ఎస్ లో చేరిన టీ టీడీపీ మాజీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను బరిలోకి దింపుతోంది బీఆర్ఎస్. మూడు పార్టీలు గట్టిగా పోరాడుతుండటంతో చేవెళ్లలో హోరాహోరి పోటీ కనిపిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఎంఐఎం ఓటు బ్యాంకు ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. గత ఎన్నికల వరకు బీఆర్ఎస్‌తో సత్సంబంధాలు కొనసాగించిన ఎంఐఎం.. ఈ మధ్య కాంగ్రెస్ పట్ల సానుకూల వైఖరి ప్రదర్శిస్తుండటం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ఎంఐఎం ఓటర్లు ఎటు మొగ్గితే ఫలితం ఆ పార్టీకి అనుకూలంగా ఉంటుందనే టాక్‌తో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అలర్ట్ అవుతున్నట్లు చెబుతున్నారు. ఇక గత అసెంబ్లీ ఫలితాలను కూడా బేరీజు వేసుకుంటున్న అభ్యర్థులు గెలుపు వ్యూహాలను అమలు చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి 7 లక్షల 7 వేల 456 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీకి 6 లక్షల 9 వేల 527 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ నాలుగు స్థానాల్లో గెలవగా, కాంగ్రెస్ మూడు స్థానాల్లో విజయకేతనం ఎగరేసింది. ఇక ఎలాగైనా ఎంపీ సీటు దక్కించుకోవాలని కలలు కంటున్న బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 3 లక్షల 35 వేల 504 ఓట్లు మాత్రమే పడ్డాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లక్ష ఓట్లు మాత్రమే తేడా ఉండటంతో.. ఆపరేషన్ ఆకర్ష్‌ను ముమ్మరంగా చేపట్టిన హస్తం పార్టీ.. పార్లమెంట్ గోల్ కొట్టేందుకు ప్రత్యేక పథకం రచిస్తోందని చెబుతున్నారు. ఇదే సమయంలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో లక్షకు పైగా ఓట్లు తేడా ఉండటంతో గులాబీ పార్టీ ధీమా ప్రదర్శిస్తోంది. గత రెండు సార్లు జరిగిన ఎన్నికల్లోనూ గులాబీ బాస్ కేసీఆర్ ఎవరిని అభ్యర్థిగా నిర్ణయిస్తే.. వారినే ఎంపీగా గెలిపించిన చేవెళ్ల ఓటర్లు.. ఇప్పుడు కూడా పార్టీ అభ్యర్థి కాసానిని గెలిపిస్తారని నమ్ముతోంది బీఆర్ఎస్ నాయకత్వం. కాంగ్రెస్, బీజేపీ నుంచి ఒకే సామాజికవర్గ నేతలు పోటీ చేస్తుండడం కూడా బీఆర్ఎస్‌కు అడ్వాంటేజ్ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారు. ఆ రెండు పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్లు ఇస్తే.. తాము బీసీని బరిలోకి దింపామని ప్రచారం చేస్తూ ముదిరాజ్ సామాజికవర్గం ఓట్లపై ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్. మరోవైపు గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు హ్యాండిచ్చి కాంగ్రెస్ అభ్యర్థిగా మారిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి పరాజయం పాలైనట్లే.. ఈసారి రంజిత్ రెడ్డికి ఓటమి తప్పదనే లెక్కలు వేసుకుంటోంది గులాబీదళం. బీఆర్ఎస్ పదేళ్లపాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తాయంటున్నారు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్. ఇక టార్గెట్ 14 అంటూ లోక్‌సభపై గురిపెట్టిన కాంగ్రెస్.. చేవెళ్ల సీటును తన ఖాతాలో వేసుకునేందుకు పకడ్బందీగా పావులు కదుపుతోంది. ఈ ఎన్నికల్లో ప్రత్యర్థులను మట్టకరిపించాలనే కాంగ్రెస్. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఖరారైన వెంటనే.. రంగంలోకి దిగిన రంజిత్‌రెడ్డి స్థానిక నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కొత్తగా పార్టీలోకి రావడంతో సీనియర్ కాంగ్రెస్ నేతలతో సమన్వయం కోసం అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు రంజిత్‌రెడ్డి. ఎంపీగా ఐదేళ్లపాటు బీఆర్ఎస్ నేతలతో సన్నిహితంగా వ్యవహరించడం వల్ల.. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలు కూడా రంజిత్‌రెడ్డికి బాగా దగ్గరయ్యారు.

'బీఫ్ తినను, హిందువుగా గర్విస్తున్నాను'.. కాంగ్రెస్ వ్యాఖ్యలపై కంగనా క్లారిటీ!

హిమాచల్‌ప్రదేశ్ లోని మండి నుంచి బీజేపీ అభ్యర్థిగా బరి లోకి దిగిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌ను రోజుకో కాంగ్రెస్ నేత టార్గెట్ చేస్తున్నారు. కంగనా రనౌత్ బీఫ్ తింటారని , అయినప్పటికి ఆమెకు బీజేపీ టిక్కెట్ ఇచ్చిందని మహారాష్ట్ర అసెంబ్లీలో విపక్ష నేత విజయ్ వడేటివార్ చేసిన వ్యాఖ్యలపై రగడ రాజుకుంది. తాను బీఫ్‌తో పాటు ఎలాంటి మాంసాహారం తిననని, తన గురించి కాంగ్రెస్ నేతలు ఇలాంటి పుకార్లు వ్యాపింప చేయడం సిగ్గుచేటని ట్వీట్ చేశారు. తాను యోగాతో పాటు ఆయుర్వేదాన్ని నమ్ముకుంటానని అన్నారు. తాను సనాతన హిందుత్వాన్ని నమ్ముతానని , ఈవిషయం ప్రజలకు తెలుసన్నారు. వారిని ఎవరూ తప్పుదారి పట్టించలేరంటూ ప్రముఖ సోషల్ మీడియా ట్విట్టర్ ఎక్స్ వేదిక పేర్కొన్నారు. కంగనాను కాంగ్రెస్ నేతలు టార్గెట్ చేయడం ఇది తొలిసారి కాదు? కొద్దిరోజుల క్రితమే కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనథే కంగనాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆమెకు ఈసీ నోటీసులు కూడా జారీ చేసింది.

కాంగ్రెస్ సోషల్ మీడియా హెడ్ సుప్రియా శ్రీనెట్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కంగనా రనౌత్‌పై అభ్యంతరకరమైన పోస్ట్ షేర్ చేయడంతో వివాదం తలెత్తింది. బీజేపీ లోక్‌సభ అభ్యర్థిగా కంగనా రనౌత్‌ను బరిలోకి దింపిన ఒక రోజు తర్వాత చేసిన ఈ పోస్ట్, కంగనా రనౌత్ చిల్లర దుస్తులతో ఉన్న చిత్రాన్ని అవమానకరమైన శీర్షికతో షేర్ చేసింది.

బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా అభివృద్ధి కనబడలేదు

అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీలోనే సాధ్యం

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుందామన్నారు.

నర్సాపూర్ (శ్రీ ప్రస్థానం ప్రతినిధి)పార్లమెంటు ఎన్నికల్లో కొద్దిగా ఆలోచన చేసి ఓటెయ్యాలని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని కంజర్ల శంకర్ యాదవ్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడానికి ప్రజలని హామీల పేరిట బుట్టలో వేసుకున్నారన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ చేయలేదన్నారు. రెండు లక్షల రుణమాపి అయిన వాళ్ళు కాంగ్రెస్‌కు ఓటెయాలని, మాఫీ కాని వాళ్లు కారు గుర్తుకు ఓటెయ్యాలన్నారు. రూ.2500కు ధాన్యాన్ని కొనకపోతే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వ్యవసాయం మీద దృష్టి పెట్టమంటే వలసల మీద దృష్టి పెట్టాడు రేవంత్ అంటూ విమర్శించారు. పంటకోతకు వచ్చిన ఇప్పటికి రైతుబంధు పడలేని పరిస్థితి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పాలనలో పల్లెలు పట్టణాలు ఎంతో అభివృద్ధి చెందాయని, మంజీరా నది చెక్ డ్యామ్ నిర్మించుకున్నామని ఈరోజున బ్రహ్మాండమైన నీటి సౌకర్యం కల్పించింది కేసీఆర్ అని గుర్తు చేశారు. నర్సాపూర్ నియోజకవర్గ స్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కేసీఆర్ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాలుగు నెలలు అవుతున్న ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ప్రజలు గుర్తించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి అధికారంలోకి వచ్చేందుకు భారీ మెజారిటీతో మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించి బిఆర్ఎస్ మంచి సపోర్టుని ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, మరియు పట్టణ అధ్యక్షులు బిక్షపతి, భూపాల్ రెడ్డి, రామ గౌడ్, భోగశేఖర్, రమణ, నర్సింలు, మధుసూద, మంజుల కాశీనాథ్, రాజు నాయక్, కల్లూరి హరికృష్ణ, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్, సత్యం గౌడ్, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మాధవీలతకు సెక్యూరిటీ...

హైదరాబాద్, ఏప్రిల్ 8, (న్యూస్ పల్స్)ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతకు కేంద్రం సెక్యూరిటీ పెంచింది. మాధవీలతకు వై ప్లస్ భద్రత కల్పిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వీఐపీ సెక్యూరిటీలో భాగంగా 11 మందికి పైగా అఖీఖఈ భద్రతా సిబ్బంది ఆమె వెంట ఉంటారు. ఎంఐఎం కంచుకోట హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి మాధవీలత బరిలోకి దిగుతున్నారు. అసదుద్దీన్ ఒవైసీ అక్కడ సిట్టింగ్ ఎంపీగా ఉన్నారు. ఎన్నికలు కావడంతో ముప్పు ఉంటుందని ఆమెకు పదకొండు మందితో కూడిన వై ప్లస్ భద్రతను కేంద్రం ఆమోదించింది. ఆరుగురు సీఆర్పీఎఫ్ సెక్యూరిటీ ఆఫీసర్లు మాధవీలత వెంట ఉండి పహారా కాస్తారు. మరో ఐదుగురు భద్రతా సిబ్బంది బీజేపీ ఎంపీ అభ్యర్థి ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉంటారు.

సినీ ప్రస్థానం

పుష్ప 2 టీజర్.. జాతరలో బన్నీ బీభత్సం!

PUSHPA 2
THE RULE
SUKUMAR
TEASER
OUT NOW
15 AUG 24

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్లో రూపొందుతున్న పుష్ప సెకండ్ పార్ట్ పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఫస్ట్ పార్ట్ కంటే ఇప్పుడు రెండో భాగం అంతకుమించి అనేలా ఉండాలి అని మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను 300 కోట్లకు పైగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇక ఇప్పటికే సినిమాకు సంబంధించిన టీజర్ హడావిడితో కావలసినంత హైప్ క్రియేట్ చేశారు. రోజుకో పోస్టర్ విడుదల చేస్తూ టీజర్ పై మరింత అంచనాలను తీసుకురావడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు అనే చెప్పాలి. ఇక సినిమాలో జాతర ఎపిసోడ్ కు సంబంధించిన యాక్షన్ సీన్ కూడా గట్టిగా ఉండబోతున్నట్లు చాలా రకాల లీకులు వచ్చాయి. ఇక ఇప్పుడు మొత్తానికి టీజర్ లో అదే సన్నివేశాన్ని హైలెట్ చేయడం ఫ్యాన్స్ కు మంచి కిక్ అయితే ఇస్తుంది. నేడు అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా టీజర్ రిలీజ్ చేశారు. ఒశ్రీబనీ ఖీవజీట - మంజుమ్మల్ బాయ్స్.. 2 రోజుల్లో లక్ష మంది! జాతర హడావిడితోపాటు అల్లు అర్జున్ ఊర మాస్ లో భీకరమైన అమ్మవారి లుక్కులో చాలా ఉగ్రరూపంతో కనిపిస్తూ ఉండడం టీజర్ కు మరింత బూస్ట్ ఇచ్చింది. ఇక ఇందులో విలన్స్ ను ఊచకోత కోసే యాక్షన్ ఎపిసోడ్ కూడా బలంగా ఉండబోతున్నట్లు అర్థమవుతుంది. అల్లు అర్జున్ కత్తితో బొట్టు పెట్టుకోవడం అలాగే ఉగ్రరూపంతో స్టెప్పులు వేయడం వంటి అంశాలు కూడా మరింత హైలెట్ అవుతున్నాయి. ఇక లుక్ విషయంలో అల్లు అర్జున్ ఎంత పర్ఫెక్ట్ గా ఉంటాడో మరోసారి ఈ ఒక్క టీజర్ తో అర్థం అయిపోయింది. అతని అరికాలు నుంచి నుదుట బొట్టు వరకు అన్ని విషయాల్లో కూడా పక్కా లెక్కలతో సుకుమార్ అల్లు అర్జున్ ను ప్రజెంట్ చేసినట్లుగా అర్థమవుతుంది. చూస్తుంటే ఈ యొక్క సన్నివేశం తోనే థియేటర్లో పూనకాలు తెప్పించేలా ఉన్నారు అనే కామెంట్స్ వస్తూ ఉన్నాయి. అదిరిపోయే ఛాన్స్ మొత్తానికి లాస్ట్ షాట్ కూడా గూస్ బంప్స్ తెప్పించే లాగా కనిపిస్తోంది. ఇక పుష్ప సెకండ్ పార్ట్ లో ఇది కేవలం శాంపిల్ మాత్రమే అని కూడా మేకర్స్ చెబుతున్నారు. ఇలాంటి హై వోల్టేజ్ సన్నివేశాలు సినిమాలో ఇంకా చాలా ఉన్నాయని కూడా తెలుస్తోంది. సినిమాను ఈ ఎడాది ఆగస్టు 15వ తేదీన గ్రాండ్ గా విడుదల చేయాలని అనుకుంటున్న విషయం తెలిసిందే. విడుదల డేట్ విషయంలో అప్పుడప్పుడు కొన్ని రకాల రూమర్స్ వస్తున్నప్పటికీ మేకర్స్ మాత్రం ఆ విషయంలో డౌట్ అక్కర్లేదు అన్నట్లుగానే అప్డేట్స్ అయితే ఇస్తున్నారు. మరి ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద 1000 కోట్ల మార్క్ ను అందుకుంటుందో లేదో చూడాలి.

రాజమండ్రి..విశాఖ షెడ్యూల్ తో ముగింపే!

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 85 శాతం చిత్రీకరణ పూర్తయింది. పెండింగ్ షూట్ కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని శంకర్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ కి రంగం సిద్దం చేస్తున్నట్లు తెలుస్తోంది. తొలుత ఏప్రిల్ నెలఖరుకల్లా పూర్తవుతుందని యూనిట్ భావించింది కానీ కాస్త డిలే అవుతున్నట్లు తాజా సమాచారం. రష్మిక కి ఎవరి సలహాలు అవసరం లేదుట! ఈనెల మూడవ వారం నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుందని తెలిసింది. చివరి షెడ్యూల్ హైదరాబాద్ లో కాకుండా రాజమండ్రి..విశాఖలో ముగించాలని ప్లాన్ చేసారుట. ఆ రెండు ప్రదేశాల్లో కీలక సన్నివేశాలు చిత్రీక రించనున్నారని సమాచారం. రాజమండ్రి బ్రిడ్జి దగ్గర..వివాఖ బీచ్ వద్ద కొన్ని సన్నివేశాలు చిత్రీకరిం చనున్నారుట. ఆ రెండు చోట్లే కాకుండా సిటీలో మరికొన్ని చోట్లు షూట్ జరగనుందని సమాచారం. దీంతో సినిమాలో రాజమండ్రి..విశాఖ ప్రాంతాలు బాగా హైలైట్ అవుతాయని తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభమే రాజమం డ్రిలో జరిగింది. తొలి షెడ్యూల్ అక్కడే భారీ జనసందోహం మధ్య మొదలైంది. అక్కడ కొన్ని రోజుల పాటు షూట్ చేసి అక్కడ నుంచి హైదరాబాద్ కి షిఫ్ట్ అయింది. అనంతరం విశాఖలోనూ కీలక షెడ్యూల్స్ చేసారు. హైదరాబాద్ లో షూటింగ్ అంతా రామోజీ ఫిలింసిటీలోని సెట్స్ లోనే జరిగింది. అంటే నేచురల్ లొకేషన్స్ ఏపీ అని తెలుస్తోంది. ఇది పొలిటికల్ బ్యాక్ డ్రాప్ స్టోరీ అని ఇప్పటికే ప్రచారంలో ఉంది. 'ఒకే ఒక్కడు' రేంజ్ లో ఉంటుందని అంటున్నారు. ఇందులో చరణ్ ఐఏఎస్ ఆఫీసర్ గా...పొలిటిషన్ పాత్రలు పోషిస్తున్నట్లు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఆ పాత్రలకు సంబంధించి ఏపీలో ఆ రెండు సిటీలు సినిమాలో కీలకంగా మారుతున్నట్లు తెలుస్తుంది.

గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి.. అదిరిపోయే ఛాన్స్

తెలుగు ఇండస్ట్రీలో మల్టీ టాలెంటెడ్ గా దూసుకుపోతున్నారు టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్న ఆయన.. రీసెంట్ గా గామి మూవీతో వచ్చి అదరగొట్టేశారు. ఎవరూ చేయడానికి సాహసించని రోల్ ను సెలెక్ట్ చేసుకుని మంచి హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తన నటనతో సినీ విమర్శకులను కూడా అబ్బురపరిచారు. ఇప్పుడు గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీతో సందడి చేయనున్నారు.ఛల్ మోహన్ రంగ ఫేమ్ డైరెక్టర్ కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేసుకున్న ఈ సినిమా మే17వ తేదీన విడుదల కానుంది. గోదావరి బ్యాక్ డ్రాప్ లో విలేజ్ పొలిటికల్ డ్రామాగా రానున్న ఈ చిత్రంలో విశ్వక్ సేన్.. కోనసీమ కుర్రాడిగా కనిపించనున్నారు. అయితే ఇటీవల విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అయిన టిల్లు స్క్వేర్ రిజల్ట్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీకి మంచి బెనిఫిట్ గా మారనుంది. ఈ రెండు చిత్రాలను నిర్మించింది సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థనే. ఈ బ్యానర్ లో కొద్ది రోజుల క్రితం వచ్చిన ఆదికేశవ చిత్రం డిజాస్టర్ అయింది. దీంతో నాగవంశీ స్టోరీ ఎంపిక ఎందుకు మిస్ అయిందని అంతా అనుకున్నారు. ఆ తర్వాత వచ్చిన గుంటూరు కారం మూవీ మిక్స్ డ్ టాక్ సంపాదించుకున్నా.. తప్పంతా త్రివిక్రమ్ వైపే మళ్లింది. ఇప్పుడు టిల్లు స్క్వేర్ మూవీతో సితార సంస్థ మంచి లాభాలను అందుకుంటోంది. ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్ తో దూసుకుపోతున్న ఈ సినిమా.. ఇప్పటి వరకు రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. టిల్లు డైలాగ్స్, కామెడీకి సినీ ప్రియులు ఫిదా అవుతున్నారు. దీంతో నాగవంశీ రూటే వేరని సినీ పండితులు చెబుతున్నారు. బాక్సాఫీస్ వద్ద క్లిక్ అయ్యే చిత్రాలను ఎంచుకుంటారని మరోసారి ప్రూవ్ చేశారని అంటున్నారు. ఇప్పుడు సితార సంస్థపై క్రియేట్ అయిన పాజిటివ్ వైబ్స్.. ఆ బ్యానర్ లో వచ్చే కొత్త సినిమాలకు బెనిఫిట్ గా మారనున్నాయి. సితార ఎంటర్టైన్మెంట్స్ లైనప్ లో ఉన్న నెక్స్ట్ మూవీ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. విశ్వక్ తో పాటు హీరోయిన్లు నేహా శెట్టి, అంజలి కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీకి ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రీ రిలీజ్ బిజినెస్ జరుగుతున్నట్లు సమాచారం. మరి ఈ సినిమా టిల్లు గాడి అడ్వాంటేజ్ ను ఎలా ఉపయోగించుకుంటుందో చూడాలి.



మంజుమ్మల్ బాయ్స్.. 2 రోజుల్లో లక్ష మంది!

మంజుమ్మల్ బాయ్స్ మూవీ టాలీవుడ్ బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. రూ.20 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సర్వైవల్ థ్రిల్లర్.. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ.230 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. మాలీవుడ్ హైయెస్ట్ గ్రాసర్ గా రికార్డు క్రియేట్ చేసింది. ఇంకా ఎన్నో సంచలనాలు సృష్టించింది. 2006లో గుణ కేవ్స్ లో చిక్కుకున్న తమ మిత్రుడ్ని రక్షించుకునేందుకు ఎర్నాకులం మంజుమ్మల్ బాయ్స్ చేసిన సాహసాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారు మేకర్స్.మాలీవుడ్ డైరెక్టర్ చిదంబరం ఎస్ పొదువల్ అద్భుతంగా తెరకెక్కించిన ఈ సినిమాను అదే పేరుతో టాలీవుడ్ లో మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 6వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రస్తుతం అదరగొడుతోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది.ఇప్పటికే మాలీవుడ్ బ్లాక్ బస్టర్ హిట్ చిత్రం ప్రేమలు తెలుగు వెర్షన్ క్రియేట్ చేసిన రికార్డును బద్దలకొట్టింది మంజుమ్మల్ బాయ్స్. తొలి రోజు అత్యధిక టిక్కెట్లు అమ్ముడుపోయిన మలయాళ డబ్బింగ్ మూవీగా నిలిచింది. ప్రేమలు కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఈ మూవీ టికెట్లు అమ్ముడయ్యాయి. ఇక రెండో రోజు ఆదివారం అనేక చోట్ల హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. ఫస్ట్ డే కన్నా రెండో రోజు రెట్టింపు వసూళ్లను రాబట్టిందీ చిత్రం.ప్రముఖ టికెట్ సెల్లింగ్ వెబ్ సైట్ బుక్ మై షోలో ఈ సినిమాకు తొలి రోజు రూ.34 వేల టికెట్లు అమ్ముడవ్వగా.. రెండు రోజులు కలిపి లక్షకుపైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. పలు చోట్ల డిమాండ్ ఎక్కువగా ఉండటంతో మల్టీప్లెక్స్ ల్లో ఎక్స్ ట్రా షోలు వేస్తున్నారు. దీని బట్టి చూస్తుంటే.. తెలుగు ప్రేక్షకులు ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నట్లు అర్థమవుతోంది. మరో రెండు వారాల పాటు ఈ మూవీ వసూళ్లు తగ్గవని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.తెలుగులో ఈ సినిమాకు భారీ వసూళ్లు వస్తుండడంతో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఫుల్ హ్యాపీ గా ఉంది. ఈ మూవీలో సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్ భాసి కీలక పాత్రల్లో నటించారు. పరవ ఫిల్మ్స్ బ్యానర్ పై బాబు షాహిర్, సౌబిన్ షాహిర్, షాన్ ఆంటోని నిర్మించిన ఈ చిత్రం.. కోలీవుడ్ లో కూడా మంచి విజయం సాధించింది. మరి ఫ్యూచర్ లో ఈ సినిమా ఇంకా ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.

ధోని సక్సెస్‌ఫుల్ కెప్టెన్.. ప్రశంసలు కురిపించిన గౌతమ్ గంభీర్

ఐపీఎల్-2024లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరుగుబోతున్నది. చెన్నై వేదికగా వేదికగా జరుగనుండగా.. సీఎస్‌కే మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై కేకేఆర్ మెంటర్ గౌతమ్ గంభీర్ ప్రశంసలు కురిపించాడు. ప్రపంచ క్రికెట్‌లో సక్సెస్‌ఫుల్ కెప్టెన్లలో ధోనీ ఒకడని.. అతని సారథ్యంలో భారత్ మూడుసార్లు ఐసీసీ టైటిల్స్ సాధించిందని తెలిపాడు.2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీని ధోనీ సారథ్యంలోనే నెగ్గినట్లు గౌతి ప్రశంసించాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి మిస్టర్ కూల్.. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఆడుతున్న విషయం తెలిసిందే.గత సీజన్ వరకు కెప్టెన్‌గా కొనసాగిన ధోనీ ఈ సీజన్ ప్రారంభానికి ముందే కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అతనిస్థానంలో రుతురాజ్ గైక్వాడ్ జట్టుకు కెప్టెన్‌గా యాజమాన్యం ప్రకటించింది. ఐపీఎల్‌లో 226 మ్యాచ్‌లకు ధోనీ కెప్టెన్‌గా వ్యవహరించగా.. జట్టు 133 విజయాలను నమోదు చేసింది. ఇక చెన్నై ? కోల్‌కతా మ్యాచ్‌కు ముందు ధోనీ కెపెన్సీపై గంభీర్ మాట్లాడుతూ.. భారత్‌కు విజయవంతమైన కెప్టెన్ అని.. ఎవరూ ధోనీ స్థాయికి ఎవరూ చేరుకోగలరని తాను అనుకోవడం లేదని పేర్కొన్నాడు. మ్యాచ్ ఫినిష్ చేయడంలో ధోనీ నైపుణ్యాన్ని సైతం గంభీర్ ప్రశంసించాడు. ఇదిలా ఉండగా.. కేకేఆర్ జట్టు ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో జోరుమీదున్నది. ఆడిన మూడు మ్యాచుల్లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో రెండు స్థానాలో కొనసాగుతున్నది. ఇక చెన్నై జట్టు నాలుగు మ్యాచుల్లో రెండింట్లో నెగ్గింది.

బ్యాట్ విరగొట్టుకుని, అదే బంతికి ఔటైన అఫ్రిది

పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది వినూత్న రీతిలో ఔటైన ఘటనకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం నెట్టింట వైరలవుతుంది. లండన్‌లో జరిగిన ఓ టీ10 మ్యాచ్ సందర్భంగా అఫ్రిది బ్యాట్ విరగొట్టుకుని, అదే బంతికి ఔటయ్యాడు.వివరాల్లోకి వెళితే.. టీమ్ యూరప్, బ్రిటిష్ అండ్ ఐరిష్ నైట్స్ జట్ల మధ్య జరిగిన ఓ టీ10 మ్యాచ్‌లో అఫ్రిది పాల్గొన్నాడు. ఈ మ్యాచ్‌లో టీమ్ యూరప్‌కు ప్రాతినిధ్యం వహించిన అఫ్రిది.. ఇన్నింగ్స్ మూడో ఓవర్ రెండో బంతికి ఔటయ్యాడు.ఒలివర్ రిలే బౌలింగ్‌లో అతనికే రిటర్న్ క్యాచ్ ఇచ్చి అఫ్రిది పెవిలియన్‌కు చేరాడు. ఒలివర్ సంధించిన బంతిని అఫ్రిది లెగ్ సైడ్ దిశగా ఆడే ప్రయత్నం చేయగా.. బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకుని గాల్లో లేచింది. బంతి బలంగా తాకడంతో బ్యాట్ రెండు ముక్కలైంది. హ్యాండిల్ అఫ్రిది చేతిలోనే ఉండిపోగా.. మరో ముక్క లెగ్ సైడ్ దిశలో వెళ్లి పడింది. గాల్లోకి లేచిన బంతిని ఒలివర్ క్యాచ్ పట్టుకోవడంతో అఫ్రిది వినూత్న రీతిలో ఔటయ్యాడు. క్రికెట్‌లో ఇలాంటి ఘటనలు అప్పుడప్పుడు జరుగుతుంటాయి.కాగా, 2018లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన షాహిద్ అఫ్రిది.. నాటి నుంచి విదేశీ లీగ్‌ల్లో పాల్గొంటున్నాడు. ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ లీగ్‌ల్లో అఫ్రిది కనిపిస్తూ ఉంటాడు. ఇటీవల శ్రీలంకలో జరిగిన లెజెండ్స్ క్రికెట్ ట్రోఫీలోనూ అఫ్రిది దర్శనమిచ్చాడు. క్రికెట్‌తో అనునిత్యం టచ్‌లో ఉండే అఫ్రిది టీవీ డిబేట్లలో పాల్గొంటుంటాడు. 47 ఏళ్ల అఫ్రిది ప్రస్తుత పాక్ క్రికెటర్‌కు పిల్లనిచ్చిన మామ.

గర్భిణీ మరియు పాలిచ్చే మహిళలకు పసుపు మంచిదా?

మొక్కల ఆధారిత ఉత్పత్తులు .షధంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వీటిలో, పసుపును పురాతన కాలం నుండి దాని ఔషధ గుణాలకు ఉపయోగిస్తున్నారు. పసుపులోని ప్రాథమిక కర్కుమినాయిడ్ కర్కుమిన్ కొత్త తల్లులతో సహా అన్ని వయసుల మరియు వైద్య పరిస్థితులకు అనేక ఆరోగ్య ప్రోత్సాహక ప్రయోజనాలను కలిగి ఉంది. తల్లి పోషణ ఒక ముఖ్యమైన అంశం. ఎందుకంటే ఇది స్వల్ప మరియు దీర్ఘకాలిక సంతానం మరియు తల్లి ఆరోగ్యంతో ముడిపడి ఉంది. పసుపు, లేదా హల్ది, సాధారణంగా ఉపయోగించే వంట హెర్బ్, ఇది గర్భధారణ సమయంలో మరియు గర్భధారణ తర్వాత ఒక అద్భుత హెర్బ్ అని నిరూపించగలదు. ఈ వ్యాసంలో, గర్భిణీ మరియు తల్లి పాలిచ్చే మహిళలకు పసుపు యొక్క అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి మీరు తెలుసుకోవచ్చు. గర్భధారణ మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుంది గర్భధారణ మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుంది గర్భధారణ సమయంలో హార్మోన్లు, జీవక్రియ మరియు సైటోకిన్‌లలో మార్పులు ఇన్సులిన్ నిరోధకత అభివృద్ధికి దారితీస్తాయి. తల్లి మరియు బిడ్డలపై స్వల్ప మరియు దీర్ఘకాలిక ప్రభావాలతో గర్భధారణ మధుమేహాన్ని నియంత్రించడం. ఒక అధ్యయనం ప్రకారం, కర్కుమిన్ గ్లూకోజ్ స్థాయిని 100 ఎఱ / ఎఱ తగ్గిస్తుంది మరియు 20 వ రోజు నాటికి యాంటీఆక్సిడెంట్ ఒత్తిడిని మెరుగుపరుస్తుంది. ఇది గర్భిణీ స్త్రీలు మరియు పిండంపై సానుకూల ప్రభావాలను చూపుతుంది. గర్భధారణ సమయంలో అధిక రక్తపోటును తగ్గించడానికి ఇక్కడ కొన్ని సులభమైన మార్గాలు ఉన్నాయి!గర్భధారణ సమయంలో అధిక రక్తపోటును తగ్గించడానికి ఇక్కడ కొన్ని సులభమైన మార్గాలు ఉన్నాయి! ప్రీక్లాంప్సియా ప్రమాదాన్ని తగ్గిస్తుంది ప్రీక్లాంప్సియా ప్రమాదాన్ని తగ్గిస్తుంది తల్లి మరియు బిడ్డల యొక్క జీవక్రియ అవసరాలు మరియు అభివృద్ధి చెందుతున్న పిండానికి సరైన రక్త ప్రవాహాన్ని నిర్ధారించడానికి గర్భధారణ సమయంలో కొన్ని గుండె మార్పులు సంభవిస్తాయి. గర్భధారణ సమయంలో ప్రీక్లాంప్సియా లేదా అధిక రక్తపోటు తరచుగా 20 వారాల తర్వాత ప్రారంభమవుతుంది మరియు నిర్వహించకపోతే, సమస్యలు లేదా మరణానికి దారితీస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం, ప్రీక్లాంప్సియాకు దోహదపడే సైటోకిన్‌లను తగ్గించడానికి 0.36 ఎఱ / ఎఱ కర్కుమిన్ సహాయపడుతుంది. : డయాబెటిక్ ఫూట్ అంటే ఏమిటో తెలుసుకోండి, దీని కారణంగా పాదాలకు గాయం అవుతుందనే భయం ఉందా డయాబెటిక్ ఫూట్ అంటే ఏమిటో తెలుసుకోండి, దీని కారణంగా పాదాలకు గాయం అవుతుందనే భయం ఉందా పిండం పెరుగుదల మరియు అభివృద్ధికి సహాయపడుతుంది పిండం పెరుగుదల మరియు అభివృద్ధికి సహాయపడుతుంది పిండం యొక్క పెరుగుదల మరియు అభివృద్ధిలో మంచి గర్భాశయ వాతావరణం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మరియు ఇది తల్లి పోషకాహారలోపాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఇది తల్లి మరియు బిడ్డ ఇద్దరికీ ప్రతికూల ప్రభావాలకు దారితీస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం, గర్భధారణ రోజు నుండి 1.5-19.5 నుండి 100 మి.గ్రా కర్కుమిన్ బలమైన యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రతిస్పందనలను ప్రేరేపిస్తుంది. పిండం పుట్టిన బరువును మెరుగుపరుస్తుంది, మంట మరియు యాంటీఆక్సిడెంట్ నష్టాన్ని తగ్గిస్తుంది. తద్వారా జన్యు స్థాయిలో గణనీయమైన పిండం అభివృద్ధి చెందుతుంది. గర్భధారణ సమయంలో వంకాయను ఎప్పుడూ తినకూడదు ... ఎందుకో తెలుసా?గర్భధారణ సమయంలో వంకాయను ఎప్పుడూ తినకూడదు ... ఎందుకో తెలుసా? విషాన్ని తగ్గిస్తుంది విషాన్ని తగ్గిస్తుంది రసాయనాలు మరియు ధూమపానం, మాదకద్రవ్యాలు మరియు ఆల్కహాల్ వంటి సహజ విష కారకాలకు తల్లి బహిర్గతం విషాన్ని ప్రేరేపిస్తుంది మరియు పిండాన్ని ప్రభావితం చేస్తుంది. పసుపులో కర్కుమిన్ ఈ ఏజెంట్ల వల్ల కలిగే తల్లి మరియు పిండం విషాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్లాస్టిక్ మరియు పాదరసం మరియు సీసం వంటి భారీ విష లోహాలలో లభించే బిస్ ఫినాల్-ఎ అనే రసాయనం వల్ల గర్భిణీ స్త్రీలలో విషాన్ని తగ్గించడానికి కర్కుమిన్ సహాయపడుతుంది. నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది హార్మోన్ల హెచ్చుతగ్గుల కారణంగా గర్భధారణ సమయంలో స్త్రీలు చిగురువాపు వచ్చే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా రెండవ మరియు ఎనిమిదవ నెలల మధ్య. పసుపు యొక్క యాంటీమైక్రోబయల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రభావం సంభవం తగ్గించడానికి మరియు చిగురువాపు, ఫలకం మరియు చిగురువాపు వంటి నోటి పరిస్థితులను నివారించడంలో సహాయపడుతుంది. పసుపు రూట్ లేదా పసుపు బెండు నుండి తయారైన కషాయాలను గర్భధారణ సమయంలో ఈ పరిస్థితికి చికిత్స చేయడంలో సహాయపడుతుంది.

పట్నం మనిషారెడ్డి ముమ్మర ప్రచారం...

శ్రీ ప్రస్థానం మేడ్చల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : వనస్థలిపురం రైతు బజార్ లో తల్లికి మద్దతుగా పట్నం మనిషారెడ్డి ముమ్మర ప్రచారంకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్ రెడ్డి.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్ టి ఎస్ ఆర్ టి సి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతున్న పట్నం మనిషారెడ్డి రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.. దేశంలో అధికారంలోకి రాగానే రూ 2 లక్షల రుణమాఫీ పట్నం సునీత మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎల్బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

టేక్మాల్ లో వ్యక్తి అదృశ్యం



టేక్మల్ శ్రీ ప్రస్థానం న్యూస్ –మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి అదృష్టమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది టేక్మాల్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం టేక్మాల్ గ్రామానికి చెందిన బాజా గణేష్ 28 అతను వృత్తి ఫోటోగ్రాఫర్ మంగళవారం రోజు ఫోటోలు తీయడానికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు ఒదా మూడు లేదా నాలుగు రోజులు గడుస్తుందని చెప్పారు ఇటీవల రాత్రి సమయంలో ఫోటో చేయడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ అని వస్తుందని చుట్టుప్రక్కల బంధువుల వద్ద వెతికిన ఆయన ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం పోలీస్ స్టేషన్ తన తండ్రి ఫిర్యాదు చేశారు తండ్రి కిష్టయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళి తెలిపారు

జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు తెలుగు సంవత్సరాది ఉగాది పండగ మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మెదక్ జిల్లా ఎస్పీ డా,బాలస్వామి.

మెదక్ శ్రీ ప్రస్థన్నం న్యూస్ :–మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డా. శ్రీ.బి.బాలస్వామి ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ...జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు తెలుగు సంవత్సరాది ఉగాది పండగ మరియు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసినారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మరియు రంజాన్ పండగని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు , పోలీస్ అధికారులకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో తీపి చేదు షడ్రుచులు కలగలిపి ఆస్వాదిస్తూ శాంతి సౌభాగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగ, ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ పండగలు ఏకకాలంలో వస్తున్నందున కులమతాలు వేరైనా మొదటిగా మనమందరం భారతీయులమన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. వివిధ మతాలకు చెందిన పండగలు ఏకకాలంలో వస్తున్నాయని, ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందన్నారు.ఎలాంటి గొడవలకు తావులేకుండా, కుల–మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని ఎస్పీ గారు సూచించారు. సంఘవిద్రోహశక్తులు ఎవరైనా మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన, సామాజిక మాధ్యమాలలో పోస్టులు చేసినా వారిపైన చట్ట పరంగా కఠిన చర్యలుంటాయన్నారు.ప్రజలకు పూర్తి భరోసా భద్రత కల్పిస్తామని, పండుగల సందర్భంగా ఇతర మతస్తులను గౌరవిస్తూ పండగలు జరుపుకోవాలని, జిల్లా ప్రజలు ఐక్యతను చాటాలని, అలాగే పండగ సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు.

జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి

నారాయణఖేడ్(శ్రీ ప్రస్థానం ప్రతినిధి):– జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు చేపట్టారు ఎక్కడైనా తాగునీటి సమస్య ఉన్నట్లు పత్రికల్లో వార్తలు వస్తే వెంటనే వెంటనే స్పందించాలి జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి త్రాగు నీటి నివారణకు గ్రామాలల్లో వున్నా వనరులు వినియోగించుకోవాలి ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి / డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ భారతి హోలికేరి, ఎంపీడీవోలు,, ఎంపీవోలు, మున్సిపల్, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష.జిల్లాలో ఈ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు వెంటనే చేపట్టాలని డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ, జిల్లా ప్రత్యేక అధికారి భారతి హోళీ కేరి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్, మిషన్ భగీరథ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎండలు ఈ వేసవిలో ఎక్కువగా ఉన్నందున తాగునీటి సరఫరా కి అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని భారతి హోలికేరి అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని జనావాస ప్రాంతాలకు ప్రతిరోజు తాగునీటి సరఫరా అయ్యేలా అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఎక్కడైనా మిషన్ భగీరథ నీళ్లు రాని ,జనావాసాలకు పంచాయతీ బోరు మోటార్ల ద్వారా ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చర్యలు చేపట్టారా అని అడిగి తెలుసుకున్నారు అన్ని గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు మండలాల ప్రత్యేక అధికారులు , ఎంపీడీవోలు ప్రతిరోజు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సంప్రదిస్తూ ఆయా గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి స్థాయిలో మంచినీటి సరఫరా లో ఇబ్బందులు తలికితే త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.. పూర్తి స్థాయి నీటి సరఫరా లో సమస్యలు తలెత్తితే గ్రామాల్లో ఉన్న గ్రామాలల్లో వున్నా సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ద్వారా అందుతున్న పూర్తి స్థాయి నీటి సరఫరా వివరాలు వెంటనే అందించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో ఈ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు ఉంది అన్నారు. ప్రభుత్వం తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు . జిల్లా యంత్రాంగం వేసవి లో తాగునీటి సమస్య తలెత్తే గ్రామాలలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులు ఆదేశించారు.ఎక్కడైనా తాగునీటి సమస్య ఉన్నట్లు పత్రికల్లో వార్తలు వస్తే వెంటనే అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవతీసుకోవాలన్నారు .ప్రతి జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇస్తే వెంటనే తగునుడి సమస్య పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసే కంట్రోల్ రూమ్ పై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహనకల్పించాలన్నారు. జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్లు సైతం కేటాయించినట్లు తెలిపారు. ప్రజలకు వేసవి ముగిసే వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు . ఏదైనా సమస్య వస్తే గ్రిడ్ మరియు ఇంట్రా ఇంజనీర్లు కలిసి పరిష్కరించాలి. ప్రత్యామ్నాయ లోకల్ పర్సన్ అందుబాటులో ఉంచుకోవాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు 24 గంటల లోపల నీటిని పునరుద్ధరించకపోతే చర్యలు తీసుకోవాలని , ప్రతి గ్రామపంచాయతీలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ల ఫోన్ నెంబర్లను పోస్టర్ల ద్వారా ప్రదర్శించి ఏదైనా సమస్య వస్తే ఫోన్ చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీలు 26 మండలాల్లో సింగూర్ నుండి మంజీరా జలాలు అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అమీన్పూర్ తెల్లాపూర్ బొల్లారం మున్సిపాలిటీలకు మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ద్వారా తాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం చేపట్టిన చర్యలను వివరించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు అందుబాటులో నుండి ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులు తో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండల ప్రత్యేక అధికారి, మిషన్ భగీరథ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ల మునిసిపల్ ఈ ఈ లు , సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి ఇతర మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరం భాగస్వామ్యం కావాలి.



మెదక్ శ్రీ ప్రస్థానం న్యూస్ :– ?డ్రగ్స్ ని రూపుమాపడంలో ప్రతి ఒక్కరు సహకరించండి....?గంజాయి రవాణాకు పాల్పడితే పీడీయాక్ట్. మెదక్ జిల్లాలోని గౌరవ మల్టీ జోన్ ? ఎ ఐ.జి.పి శ్రీ.ఎ.వి.రంగనాథ్, ఐ.పి.ఎస్ గారు మల్టీ జోన్ ? ఎ జిల్లాల ఎస్.పి లు సి.పి ల పోలీస్ అధికారులతో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నియంత్రణ, వాటి నివారణకు తీసుకోవాల్సిన అంశాల పైన దృశ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్.పి. గారు జిల్లా పోలీస్ అధికారులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మల్టీ జోన్ ? ఎ ఐ.జి.పి శ్రీ.ఎ.వి.రంగనాథ్, ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ.... దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా మత్తు పదార్థాల సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వాటిని యువతకు దూరం చేయాలనే లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి ప్రదేశాలను గుర్తించాలని గంజాయి సేవించే వ్యక్తులను గుర్తించి వారి ద్వారా గంజాయి ఎక్కడ నుండి సప్లై చేస్తున్నారు అనే సమాచారాన్ని సేకరించాలి. జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు సమూలంగా నిర్మూలించాలి. అభివృద్ధికి అవరోధంగా గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు లేకుండా చేయ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. యువతను ప్రజలను రక్షించవలసిన బాధ్యత మన పైనే ఉందన్నారు. గంజాయి సేవించిన వ్యక్తి మత్తులో ఎన్నో చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేసే అవకాశం ఉన్నందున ముందుగానే దాన్ని నిర్మూలించాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి ప్రజలతో సంబంధాలు ఏర్పరుచుకుని గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు సేవించకుండా విక్రయించకుండా నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు,ఈ విషయం గురించి ప్రజల్లో మెరుగైన చైతన్యం కొరకు పోలీసు కళాబృందం వారిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. లాడ్జీలు, బస్టాండ్లు, కాలేజీలు, లేబర్ అడ్డాలు తదితర ప్రదేశాల పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా మత్తు పదార్థాల సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వాటిని యువతకు దూరం చేయాలనే లక్ష్యంగా జిల్లా సిబ్బంది పని చేయాలని సిబ్బందిని సూచించారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో పూర్తిస్థాయిలో సమూలంగా నియంత్రించాలని అందుకోసం హోంగార్డు నుండి పై స్థాయి అధికారి వరకు కష్టపడాల్సి వుంటుందని కావున ప్రతి వ్యక్తి మాదకద్రవ్యాలకు సంబందించి ఎటువంటి సమాచారం ఉన్న తమ వంతు భాద్యతగా పోలీసులకి వెంటనే తెలియపరచాలని కొరారు. ఇందుకోసం పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలో గంజాయి మరియు గుట్కా రవాణాకు పాల్పడిన వ్యక్తుల సమాచారంతో పాటు గంజాయి సాగు చేసిన వ్యక్తుల సమాచారాన్ని సేకరించడంతో పాటు వారి ప్రస్తుత స్థితిగతులపై ఆరాతీయడం, గంజాయి వినియోగించే వారి సమాచారాన్ని కూడా అధికారులు సేకరించాల్సి వుంటుందని. గంజాయి రవాణాకు పాల్పడేవారి సమాచారాన్ని తెలుసుకోనేందుకుగాను పటిష్టమైన ఇన్ఫార్మర్ వ్యవస్థను ఏర్పాటు తీసుకోవాలని సూచించారు. గంజాయి నియంత్రణలో ప్రతిభ కనబరిన అధికారులు, సిబ్బందికి రాష్ట్ర స్థాయిలో రివార్డు మరియు మంచి గుర్తింపు లభిస్తుందని ముఖ్యంగా గంజాయి నియంత్రణ తాత్కాలికంగా కాకుండా శాశ్వతం నియంత్రించే మార్గాలపై అధికారులు సిబ్బంది దృష్టి పెట్టాలని, గంజాయి కట్టడికి పోలీస్ అధికారులు నైపుణ్యంతో కూడిన యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని సూచించారు.అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలేజీలపై దృష్టి సారించాలని, గంజాయి అమ్మకాలు, వినియోగం వలన జరిగే పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతి గంజాయి రవాణా, సాగుకు పాల్పడే వారి మూలాలను గుర్తించి వారిని పట్టుకోవాలని, గంజాయి రవాణాకు పాల్పడిన నిందితులపై అవకాశాన్ని బట్టి వారిపై పీడీయాక్ట్ లను నమోదు చేయడంతో పాటు గంజాయి నిందితుల నేరాలు కోర్టులో రుజువైయ్యే విధంగా నైపుణ్యంతో కూడిన దర్యాప్తుతో పాటు తగిన సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశ పెట్టాలని సూచించారు. గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే మెదక్ జిల్లాపోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గంజాయి మరియు మత్తు పదార్థాల విషయంలో చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ సామీక్షా సమావేశంలో జిల్లా ఎస్.పి తో పాటు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ .ఎస్.మహేందర్ తూప్రాన్ డి.యెస్.పి.వెంకట్ రెడ్డి మరియు మెదక్ డి.ఎస్.పి రాజేశ్వర్ జిల్లా సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

జిన్నారం మండలంలో ఊపందుకుంటున్న బిజెపి ప్రచారంగడపగడపన ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

శ్రీ ప్రస్థానం న్యూస్ పటాన్చెరుఈరోజు జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గారికి మద్దతుగా జిన్నారం, పెద్దమ్మగూడ గ్రామపంచాయతీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన జిన్నారం మండల బీజేపీ నాయకులు ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగెటి ప్రతాప్ రెడ్డి, రాజు రెడ్డి దోమడుగురమేష్ మరియు జిన్నారం మండలం ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ . సీతారాజుయాదవ,పద్మారావు,ఎల్ ష్ యాదవ్,బండి వెంకటేష్,పలనాటి శ్రీను బూత్ అధ్యక్షులు దేవునిగారిరాములు బుతుఅధ్యక్షులు వీరేష్, బూత్ అధ్యక్షులు లడ్డు, అశోక్,శ్రీశైలం, విష్ణువర్ధన్ చారి, విక్రమ్, శంకర్ యాదవ్, రాకేష్, మండల శాఖ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

జహీరాబాద్ పార్లమెంట్ నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మరియు శంకరంపేట మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం.....

శ్రీ ప్రస్థానం న్యూస్:– నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకరంపేట మండలాలలోఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారుజహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గారుఈ సందర్భంగా అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ శ్రీ ఎల్లారెడ్డి నియోజకవర్గం తడ్వాయి రాజంపేట మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ గారు తడ్వాయి లోని మా గార్డెన్స్ లో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ గాలి అనిల్ కుమార్ గారు పాల్గొన్నారుఈ సందర్భంగా అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ ..× ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ మోసం చేశారు. × ఎన్నికల హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదు. × డిసెంబర్ 9న 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ మాట నిలబెట్టుకోలేదు. × బ్యాంకులు రైతులకు నోటీసులు పంపుతున్నాయి. రైతులు కష్టాలపాలయ్యారు. × కోతలరాయుడు రేవంత్ వడ్లకు 500 బోనస్ ఇచ్చి 2500కు కొంటానన్నారు. యాసంగి వడ్లకన్న ఇవ్వాలి కదా. × వ్యవసాయం మీద దృష్టి పెట్టమంటే రాజకీయ వలసలపై దృష్టి పెట్టిండు. × వందరోజుల్లో అమలు చేస్తామన్న హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఎన్నికల్లో చురుకు పెట్టాలి.× రైతుబంధు కింద పెంచుతామని చెప్పిన 15వేలూ రాలేదు. × కౌలు రైతులను, వ్యవసాయ కూలీలను కూడా మోసం చేశారు.× కేసీఆర్‌కు రైతు అంటే మొదలు, రేవంత్‌కు రైతులంటే చివర.× కానీ ఇప్పుడు కరెంటు పోతోంది. నాలుగు నెలల కాలంలో రైతులను రాచి రంపాన పెట్టిండ్రు. × కేసీఆర్ మాట మీద నిలిచి పింఛన్ మొత్తాన్ని 2వేలకు పెంచిండు. కాంగ్రెస్ ఆ పింఛన్ కూడా ఎగ్గొట్టింది. × కాంగ్రెస్ డిపాజిట్ గల్లంతు కావాలి. ప్రశ్నించే గొంతును గెలిపించాలి. పార్లమెంటు ఎన్నికల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో కారునే గెలిపించాలి. × రేవంత్ ఆడవాళ్లకు నెలకు 2500 ఇస్తామని మోసం చేసిండు. అక్కచెల్లెళ్లు కారు మీద ఓటు గుద్దితే రేవంత్ రెడ్డి గూబ గుయ్యుమనాలె. × కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఆ హామీనీ ఎగ్గొట్టిండు. వచ్చే లక్ష కూడా రావడం లేదు. × నిరుద్యోగులకు 4 వేలు ఇస్తామని చెప్పిండు రేవంత్. కానీ అసలు ఆ హామీనే ఇవ్వలేదని డిప్యూటీ సీఎం నిండు అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధం చెప్పిండు. × ఇంత మోసం చేసిన కాంగ్రెస్ ఓటు వేస్తే గొర్రె కసాయివాడిని నమ్మినట్టే. × పదేళ్ల బీజేపీ పాలనలో పేదరికం, నిరుద్యోగం పెరిగింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. × కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి. మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం. × వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకుంటున్నారు. వంద రోజుల తర్వాతే కోడ్ వచ్చింది. × 2 లక్షల రుణమాఫీ, × ?వడ్లకు మక్కలకు 500 బోనస్, × ?4 వేల ఫించన్, × ?రైతుబంధు 15 వేలు,× ? మహిళలకు 2500, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం, × ?4 వేల నిరుద్యోగ భృతి, × ?ఆడపిల్లలకు ఉచిత స్కూటీ అడిగినవాళ్లే కాంగ్రెస్‌కు ఓటేయండి, అడగనివాళ్లు బీఆర్ఎస్‌కు ఓటేయండి. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోంది. ఎన్నికల హామీలను కాంగ్రెస్ మెడలు వంచి అమలు చేయిస్తాం.తెలంగాణ అభివృద్ధి కోసం కష్టపడిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి బీఆర్ఎస్‌కు ద్రోహం చేసిన బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన బిబి పాటిల్. అతణ్ణి కచ్చితంగా ఓడగొట్టి మూడో స్థానంలో నిలబెట్టాలి.దబ్బులకు, పదవులకు ఆశపడేవాళ్ళ మాత్రమే పార్టీలు మారుతున్నారు. ఉద్యమకారులను కాంగ్రెస్ కొనలేదు. బీజేపీ పాలనలో గ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగాయి. ఆ పార్టీ ప్రజలకు చేసిందేమి లేదు. కార్యకర్తలు భయపడాల్సిన పనిలేదు. అవసరమైతే మా ప్రాణాలు అడ్డుపెట్టి కాపాడుకుంటాం. ఈ కార్యక్రమంలో సర్పంచులు ,ఎంపీటీసీలు, జెడ్పీటీలు, మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు రెండు మండలల నుంచి భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757